సూర్య
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 23 సెప్టెంబర్ 2022 | పేజీలు 8

# నేడు పురపాలక శాఖ మంత్రి జిల్లాకు రాక



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :**
ఈ నెల 23వ తేదీన రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 10.30 గంటలకు ఎమ్మిగనూరు ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అనంతరం 11 గంటలకు ఎమ్మిగనూరులోని శివన్ననగర్, మైనార్టీ కాలనీల్లో నిర్మించిన టిడ్కో హౌసింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తారు. అనంతరం 2.30 గంటలకు ఆదోనికి వెళ్లి సిరిగుప్ప రోడ్డులో ఉన్న ఏపీ టిడ్కో హౌసింగ్ కాంప్లెక్స్, జగనన్న నగర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం కర్నూలుకు వచ్చి ప్రభుత్వ అతిథి గృహంలో విశ్రాంతి తీసుకుంటారు. రాత్రి ఎనిమిది గంటలకు రోడ్డు మార్గం ద్వారా మార్కాపురం వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.

# వరద జలాలన్నీ వృథానే

- సాగర్‌కు తరలిన కృష్ణమ్మ
- రాయలసీమకు ఇచ్చింది కేవలం 73 టిఎంసిల జలాలే
- 444 టిఎంసిల తుంగభద్ర జలాలు వృథా
- జలాల కేటాయింపులో ఉమ్మడి కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం
- తుంగభద్ర నదిపై అనేక ప్రాజెక్టులు నిర్మించే అవకాశం ఉన్నా పట్టించుకోని ప్రభుత్వాలు
- ఆర్భాటానికే పరిమితమైన రాయలసీమ దుర్భిక్ష కరవు నివారణ పథకం
- విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారిన బహుళార్థసాధక ప్రాజెక్టు



**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో**
శ్రీశైలం జలాశయానికి ఈ సీజన్‌లో భారీగా వరదనీరు వచ్చింది. కృష్ణా, తుంగభద్ర నదుల నుండి వరద నీరు పోటెత్తింది. కృష్ణానది నుండి ఇప్పటి వరకు 781.06 టిఎంసిల వరదనీరు వస్తే, తుంగభద్ర నుండి 444.18 టిఎంసిల నీరు వచ్చింది. మొత్తంగా 1226.21 టిఎంసిల వరదనీరు శ్రీశైలం జలాశయం చేరితే రాయలసీమకు అందిన నీరు అంతంత మాత్రమే. మల్యాల నుండి హెచ్ఎన్ఎస్‌కు 7.51 టిఎంసిల నీరు తరలిస్తే, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 73.54 టిఎంసిల నీరు మాత్రమే వివిధ ప్రాజెక్టులకు తరలించగలిగారు. 200 టిఎంసిల జలాలు రాయలసీమకు అవసరం కాగా, కేవలం 80టిఎంసిల నీటిని మాత్రమే తీసుకోగలిగారు. శ్రీశైలం చేరుకున్న వరద జలాల్లో 754.93 టిఎంసిల నీరు స్పిల్ వే ద్వారా నాగార్జునసాగర్‌కు తరలిపోతే, విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆంధ్రప్రదేశ్ 145.84 టిఎంసిలు, తెలంగాణా 201.53 టిఎంసిల నీటిని సాగర్‌కు తరలించింది. శ్రీశైలం జలాశయానికి మిగతా 2లో

## నగరంలో ఎన్ఐఏ సోదాలు

- ఎస్‌డీపీఐ నాయకుడి ఇంట్లో సోదాలు.. కీలకపత్రాలు స్వాధీనం
- పాతబస్తీలో ఉద్రిక్త వాతావరణం, ధర్నాలు



సోదాలకు వస్తున్న అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**
రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్ఐఏ సోదాల్లో భాగంగా నగరానికి ఎన్ఐఏ అధికారులు శ్రీరాములు, గణేష్, స్థానిక పోలీసులు కలిసి ఎస్‌డీపీఐ నాయకుడు ఇంతియాజ్‌బాషా ఇంట్లో సోదాలు నిర్వహించారు. గురువారం కడక్‌పురలో ఉన్న ఇంతియాజ్‌బాషా ఇంట్లో తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు. ఈ సోదాలకు నిరసనగా వన్‌టౌన్ ప్రాంతంలో ఎస్‌డీపీఐ, పీఎఫ్ఐ కార్యకర్తలు సోదాలు చేసినంతసేపు ఇంటిముందు ధర్నా చేస్తూ తక్షణమే దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎన్ఐఏ డౌన్ మిగతా 2లో



వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అధికారులు

## స్పందన పోర్టల్‌లో పరిష్కరించిన గ్రీవెన్స్ ఫోటోలను అప్‌లోడ్ చేయండి

- ప్రాధాన్యత భవన నిర్మాణాలను వేగవంతం చేయండి

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :**
గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం వెలగపూడిలోని సచివాలయం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం, ఇళ్ల నిర్మాణాలు, గ్రామసచివాలయాలు, రైతుభరోసా మిగతా 2లో

## ప్రతిపాదించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నంద్యాల టౌన్, మేజర్‌న్యూస్ :**
గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు ప్రతిపాదించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మిగతా 2లో



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జెసి



రహదారి పక్కన సంచరిస్తున్న చిరుత పులి

## శ్రీశైలంలో చిరుతపులి సంచారం

- భయాందోళనలో భక్తులు,స్థానిక ప్రజలు
- గతంలో కూడా పలుమార్లు ఔటర్ రింగ్ రోడ్డుపై చిరుత పులి సంచారం

2లో

# బుకింగ్ దారులకు చుక్కలు చూపుతున్న కీయా యాజమాన్యం

- వాహనాలు అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- నెలలు గడిచిన డెలివరి కాని కార్లు.. ప్రదక్షణలు చేస్తున్న బుకింగ్‌దారులు



పెద్దటేకూరు సమీపంలో ఉన్న కియా షోరూం

**కల్లూరు రూరల్, మేజర్ న్యూస్ :** కియా షోరూమ్‌లో కార్లు కావాలని అడ్వాన్స్‌లు చెల్లించి టోకన్ తీసుకు న్న బుకింగ్ దారులకు నిర్ణిత సమయంలో వాహనాలు అందించడం లేదని సిబ్బందిపై కొనుగోలుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మండల పరిధిలోని పెద్దటే కూరు గ్రామ రెవెన్యూ పరిధిలో జాతీయ రహదారి 44 పక్కన వెలసిన కియా షోరూమ్‌లో జిల్లా లోని అనేక మంది ఇక్కడకు వచ్చి వాహనాల కోసం టోకన్ మొత్తం చెల్లించి కార్లను బుక్ చేసుకొని వెళ్తున్నారు. అయితే షోరూమ్ ప్రారంభంలో ఒక ఏడాది పాటు కస్టమర్లకు కేటాయించిన సమయంలోపే కార్లు అంది ంచిన షోరూమ్ యాజమాన్యం నేడు వాటికి విరుద్ధంగా బుకింగ్ చేసుకున్న కస్టమర్లకు ఇచ్చిన సమయం పూరై నెలలు గడుస్తున్న అందించక పోగా చెల్లించాల్సి సొమ్మును ముందే చెల్లించుకొని వాహనాలు ఇవ్వకుండ నెలలు గడుపుతున్నారని బాదితులు మండిపడుతున్నారు. కార్లు ఎప్పుడు ఇస్తారు అని అడిగితే సరైన సమాదానం కూడా చెప్పకుండ వస్తేనే ఇస్తాము అంటూ రోజుల తరబడి షోరూమ్ చుట్టు తిప్పుతున్నారని వాపోతున్నారు. చిన్న టేకూరు గ్రామానికి చెందిన కెపి.క్రిష్ణవేణి కారు కావాలని మార్చి 24వతేది 2021న మొదట రూ.25వేలు చెల్లించి కారు బుక్ చేశారు. అయితే మూడు నెలలో ఇస్తామన్న యాజమాన్యం డబ్బుల కోసం ఇబ్బంది పెడుతున్నారేమో నన్ని మిగిలిన రూ.20లక్షలు కూడా బుకింగ్ దారులు చెల్లించారు. కారు విలువ మొత్తం దాదాపు రూ.21లక్ష ఉండగా ఇప్పటికే బుక్కింగ్ దారులు రూ.20లక్షలు చెల్లించారు. అయిన బుక్ చేసి 7నెలలు పూర్తి కావస్తున్న కారు మాత్రం అందించలేదని బాదితులు సిబ్బందిపై మండిపడుతున్నారు. సిఫారస్ చేసిన వారికి లోలోపల మాకంటే వెనక బుక్ చేసుకున్న ఎంతో మందికి కార్లు ఇచ్చిన మాకు మాత్రం ఇవ్వకుండ రోజుల తరబడి తిప్పుతున్నారని చిన్నటేకూరు గ్రామానికి చెందిన మురళి వాపోయాడు. ఆయనతోపాటు అనేక మంది బాదితులు బుకింగ్ చేసిన సమయానికి కార్లు డెలివరి ఇవ్వడం లేదని షోరూమ్ చుట్టు ప్రదక్షణలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి ఇచ్చిన గడువులోగా వాహనాలు డెలివరి చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

**ఈవిషయంపై షోరూమ్ జీఎం సోమన్నను వివరణ కోరగా:** కార్లు బుక్ చేసిన వారికి నిర్ణిత సమయంలో ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని మ్యానిఫ్యాక్షరింగ్ సమస్యతో కాస్తా ఆలస్యం అవుతుందని త్వరలో ఇచ్చేందుకు కృషిచేస్తామన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించండి

- ప్రజా చైతన్యపార్టీ నాయకుల వినతి



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న పీపీసీ నాయకులు

**కల్లూరు రూరల్, మేజర్ న్యూస్:** చెట్లమల్లాపురం గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు పాఠశాల పరిసర ప్రాంతంలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని ప్రజా చైతన్యపార్టీ, యువజన సంఘం నాయకులు తహశీల్దార్ రమేష్ బాబును కలిసి విన్నవించినట్లు తెలిపారు. గురువారం ప్రజా చైతన్యపార్టీ అధ్యక్షులు పి.క్రాంతికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చెట్లమల్లాపురం గ్రామ పరిధిలోని పోరంబోకు సర్వేనంబర్ 44నందు 2.50సెంట్ల భూమిని కేటాయించాలని డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తిచేసుకున్న చెట్లమల్లాపురం గ్రామంలో దళితులకు నేటికి అనేక షరతులు వర్తిస్తున్నాయని స్వేచ్ఛా జీవితం నేటికి అమలు కావ డం లేదని ఆయన వాపోయారు. పాఠశాల పక్కన గ్రామానికి అందుబాటులో నిత్యం ప్రజలు సంచరించే ప్రాంతంతోపాటు బస్టాండ్ ఆవరణం కావడం చేత స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. స్థలం ఏర్పాటు విషయం గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు వినతులు ఇచ్చి స్థలం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించగా ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌తోపాటు, ప్రజా చైతన్యపార్టీకి కూడా సిఫారసు ఉత్వర్లు అందించి ఏర్పాటు సహకరించాలని సూచించారన్నారు. ఈవిషయంపై కల్లూరు తహశీల్దార్ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని త్వరలో అధికారుల సలహా సూచనల మేరకు అంబే ద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయితే గ్రామంలో కొంత మంది ఆ స్థలంలో విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మాపై ఉన్నతాధికారులకు తప్పుడు పిర్యాదులు చేశారని అలాంటి పిర్యాదులకు తాము భయపడేది లేదని ఆయన పేర్కొన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాలు తిరిగి కమీటీలు ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు కార్యచరణలు నడిపిస్తామని తెలిపా రు. ఈకార్యక్రమంలో ప్రజా చైతన్యపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీతో ప్రజలపై పెనుభారం

**పెద్దకడుబూరు, మేజర్‌న్యూస్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జీఎస్టీతో ప్రజలపై పెనుభానం మోపిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక చౌడేశ్వరి దేవి దేవాలయం వద్ద జీఎస్టీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జీఎస్టీ పేరుతో సామాన్య ప్రజానీకంపై పెనుభారం మోపి ప్రజల నడ్డీ విరిచారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా దేశంలో నిత్యావసర వస్తువులధరలు విపరీతంగాపెరిగిపోయాయని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పేదలపై జీఎస్టీ పడకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పరమేష్, ఈడిగ తిక్కన్న, శ్రీనివాసులు, హనుమంతు, వెంకటేష్, ఉప్పర ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల వ్యాప్తంగా సాగు చేసి పంట దెబ్బతిన్న మొక్కజొన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవా లని బాధిత రైతులు కోరుతున్నారు. గురువారం చెలిమిల మద్దూరు గ్రామంలో సాగు చేసిన హైబ్రిడ్ మొక్కజొన్న పంటలను నంద్యాల నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభాకర్ మంజునాథన్ నరసింహులు ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ పరిశీలించారు. రైతులతో పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విత్తనాల మొలక శాతం, అధిక వర్షపాతం, గాలితో అధిక తేమ, భూమి స్వభావాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు మిరప సోయాచికుడు పొద్దు తిరుగుడు పంటలను పరిశీలించారు.పంట దిగుబడి దారుణంగా ఉందని ఎంతమంది రైతులు శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువెళ్లారు ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని రైతుల కోరారు . మండల వ్యవసాయాధికారి పనిశ్వర్‌రెడ్డి, చిలిమిల సర్పంచ్ చంద్రారెడ్డి, సిబ్బంది సురేష్ సునీత విజయ్ రైతులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

**చాగలమర్రి : మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణం గుండా సాగే 40 వ జాతీయ రహదారిపై మల్లేవే ముల రస్తా వద్ద గల బైపాస్ బ్రిడ్జి పై ద్విచక్ర వాహనం డీ కొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కడప వైపు జాతీయ రహదారి బైపాస్ పై నడిచి వెలుతున్న సుమారు 60 సంవత్సరాల వయస్సు గల మహిళను ద్విచక్ర వాహనం డీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. డీ కొన్న ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ సంఘటనా స్థలంలో పడి ఉందని ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శవ పంచనామ నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసామన్నారు. మృతి చెందిన మహిళ చిలక ఆకుపచ్చ చీర,కనకాంబరం రంగు రవిక ధరించి ఉందని ఆచూకీ తెలిసిన వారు చాగలమర్రి ఎస్ఐ 9121101168 సెల్ నెంబరుకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

## ప్రశ్నిస్తే దాడులు చేయడం సమంజసమా..?

- పోలీసుల ఫిర్యాదుతో దేవాపై కేసునమోదు



కేసు నమోదు చేసినట్టు తెలుపుతున్న సిఐ

**ఆదోని మేజర్ న్యూస్:** ఆదోని పట్టణం కల్లుబావి వీధిలో అర్థరాత్రి వేళల్లో వైయస్ఆర్ సిపి నాయకులు దాడిలో గాయాలకు గురైనా జనసేన ఐటి కోఆర్డినేటర్ మహేష్ యాదవ్‌ను జనసేనపార్టీ ఆదోని ఇంచార్జి మల్లప్ప పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ ఆదోని పట్టణం అభివృద్ధి జరగలేదని రోడ్లు సరిగా లేవంటే ఆటో డ్రైవర్‌పై గతంలో దాడి చేశారని ఇప్పుడు ఆదోని అభివృద్ధి గురించి మాట్లాడిన జనసేన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్ యాదవ్‌పై దాడిచేశారన్నారు. ఇలాంటి పరిస్థితి ఆదోని నియోజకవర్గంలో ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం ఆదోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో వైసిపి నాయకులపై ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు మేరకు అనుచిత వ్యాఖ్యలుచేసి జనసేన ఐటి కోఆర్డినేటర్ మహేష్ యాదవ్‌పై దాడిచేసిన వైసిపి పట్టణ అధ్యక్షుడు దేవాపై కేసునమోదు చేసిన రెండవ పట్టణ పోలీసులు నమోదు చేశారన్నారు.




# దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

**కల్లూరు రూరల్, మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న ఉచిత శిక్షణకై స్వీకరిస్తున్న దరఖాస్తుల స్వీకరణ ఈనెల 30వ తేది వరకు పొడగిస్తున్నట్లు స్టడి సర్కిల్ లైబ్రరీన్ యుగంధర్‌గౌడ్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సాధనకై పరీక్షలు రాసేందుకు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుపేద అభ్యర్థులకు బీసీస్టడి సర్కిల్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణతోపాటు మెటీరియల్,స్టైఫాయిండ్, దినపత్రికలు , విశాలమైన లైబ్రరీ సౌకర్యం కల్పించి వారి పోటీ పరిక్షలకు నైపుణ్యం కల్గిన శిక్షకులచే శిక్షణలు ఇప్పించి పోటీ పరీక్షలకు అన్ని విదాల సిద్ధం అయ్యేలా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మరిని వివరాలకు ఎంపీడీవో కార్యాలయం అవరణంలోని బీసీ స్టడి సర్కిల్‌లో సంప్రదించి పొందవచ్చని లేక చరవాణి ద్వారా 08518236076కు సంప్రదించవచ్చు.

## తాగిన మైకంలో పోలీస్‌పై దాడి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎదురూరు గ్రామంలో ఓ వ్యక్తి విధి నిర్వహణలో ఉన్న పోలీస్‌పై తాగినమైకంలో దాడి చేశారు. గురువారం హరినాథ్ అనే తాలూకా పోలీసు ఎదురూరు గ్రామంలో విధులు నిర్వహిస్తుండగా చాకలి మద్దిలేటి అనే వ్యక్తి తాగిన మైకంలో వచ్చి పోలీసులు వెధవలని దూషిస్తూ దుర్భాషలాడడంతో పాటు అతని అంగిపట్టుకుని కిందకు లాగి దాడిచేశారు. ఇది గ్రహించిన స్థానికులు విడిపించారు. విషయం తెలుసుకున్న సీఐ మద్దిలేటిని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామ సమీపంలోని వంక నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం వెల్దుర్తి పోలీసులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. వివరాలలోకి వెళితే వెల్దుర్తికి చెందిన నాయకంటి ఏపి 39ఎన్‌డి 1174 నెంబర్ గల ట్రాక్టర్‌పై, అదేవిధంగా అశోక్‌కుమార్ ఏపి 21టిబి 0370 నెంబర్ గల ట్రాక్టర్‌పై అక్రమంగా ఇసుకను తరలిస్తున్నందున ట్రాక్టర్లను, డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# గుర్తు తెలియని మహిళా శవం లభ్యం

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ తుమ్మలచెరువు దగ్గర గురువారం గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైనట్లు డోన్ అర్బన్ పోలీసులు పేర్కొన్నారు. అనంతరం మృతదేహాన్ని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# నాణ్యమైన పదార్థాలనే పంపిణీ చేస్తాం

**కోసిగి మేజర్ న్యూస్:** అంగన్‌వాడి సెంటర్‌కు ప్రభుత్వం పంపిణీచేసిన నాణ్యమైన పదార్థాలనే పంపిణీచేస్తామని కోల్‌మాన్‌పేట అంగన్‌వాడి కార్యకర్త సంగీతమ్మ తెలిపారు. కోల్‌మాన్‌పేట గ్రామంలో 1వ అంగన్‌వాడి సెంటర్‌లో నాసిరకమైన బెల్లం వేరుశనగ బరిఫీలను పంపిణీ చేస్తున్నట్లు సూర్యపత్రికలో రావడం జరిగింది. బెల్లం, వేరుశగ బరిఫీల్లో పురుగులు, జెర్రీలు వంటివి ఉన్నట్లు బాధితులు ఆరోపించారన్నారు. అయితే ఆ బాధితులైన అంజలి భర్త సురేష్ అంగన్‌వాడి అధికారులకు గతనెలలో పంపిణీచేసిన బరిఫీలను ఇంటిలో నిల్వఉంచడం వల్ల బరిఫీలో పురుగులు, జెర్రీలు చనిపోయినట్లు బాధితులు తెలిపారన్నారు. మంచి పౌష్టికరమైన పదార్థాలనే పంపిణీ చేసినట్లు రాతపూర్వకంగా అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అంగన్‌వాడి కార్యకర్త సంగీతమ్మ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికరమైన పదార్థాలను అందించేందుకు కృషిచేస్తామన్నారు.

# ఉల్లిరైతులను ఆదుకోవాలి



వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న రైతులు

**కోసిగి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉల్లిరైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. గురువారం వ్యవసాయ కార్యాలయం ముందు రైతులు పెద్దెత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉల్లిని ప్రభుత్వమే కొనుగో లు చేయాలన్నారు. క్వింటం రెండువే ల రూపాయలు తగ్గకుండా ప్రభుత్వమే కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలన్నారు. నష్టపోయిన ఉల్లి రైతులకు ఎకరాకు 50వేల రూపాయల వరకు ఖర్చుకావడం జరిగిందన్నారు. కావున ప్రతి రైతుకు ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు రాముడు, నాగేంద్ర, రైతులు రామి రెడ్డి, బాలహ నుమంతు, గడ్డం అనుమంతు, తిక్కయ్య, చింతుకుంట ఈరన్న, తాయన్న పాల్గొన్నారు.

# పెద్ద ఫక్రుద్దీన్ మృతికి సంతాపం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** స్థానిక శివాలయం కాలనీలోని టిడిపి నాయకులు టైలర్ చోటు తండ్రి పేరుసోముల పెద్ద ఫక్రుద్దీన్(65) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈయన మృతి పట్ల టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ భాష,సల్ల నాగరాజు, కొలిమి హుస్సేన్‌వలి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మృత దేహం పై పూలమాల వేసి మృతుడి కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతి తెలియజేసారు. అధైర్య పడవద్దని ఏ సమస్య వచ్చినా తాము ఉన్నామని ధైర్యం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలంసాగారి మౌలాలి, హనీఫ్, మదార్‌సాబ్, బషీర్, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, టైలర్‌అమీర్, జమాల్వలి, టైలర్ ఖాదర్, గాంధి,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే

# యూనివర్శిటీ పేరుమార్పు

## టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు చక్కరాళ్ల మునినాయుడు


ఆందోళన చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** పత్తికొండలో టీడీపీ ఇన్‌ఛార్జ్ కె.ఇ.శ్యాంకుమార్ ఆదేశాల మేరకు టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ప్రతిభ కళాశాల నుంచి ర్యాలీగా వచ్చి నాలుగు స్థంబాల దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు చక్కరాళ్ల మునినాయుడు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి వైద్య యూనివర్శిటీ ఏర్పాటు చేసిన నందమూరి తారకరామారావు అని, అలాంటి వ్యక్తి పేరును యూనివర్శిటీ నుంచి తొలగించి రాజశేఖర్‌రెడ్డి పేరు నామకరణం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కితీసుకుని యూనివర్శిటీకి నందమూరి తారకరామారావు పేరును పునరుద్ధరణ చేయకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయియాదవ్, రజక్, బి.టి.పవన్, లక్ష్మీనారాయణ, జీడీ మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులు

# గ్రామపంచాయతీలకు జమ చేయాలి


సర్పంచ్ రాముల విజయ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం నిధులను జమచేయాలని ఎద్దులదొడ్డి సర్పంచ్ రాముల విజయ్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేక, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధులను ప్రభుత్వం ఇతర పథకాలకు ఎలా మళ్లిస్తుందంటూ ప్రశ్నించారు. ఇకైనా ప్రభుత్వం పంచాయతీల నిధులను పంచాయతీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పునీత్‌సాగర్ అభియాన్ కార్యక్రమంలో

# రిడ్జ్ ఎన్సీసీ విద్యార్థులు


పంప్‌హౌస్ వద్ద ఎన్సీసీ విద్యార్థులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాల విద్యార్థులు పునీత్‌సాగర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నదుల పరిశుభ్రతలో జూనియర్ వింగ్, జూనియర్ డివిజన్‌కు సంబంధించి తుంగభద్రా నది పంప్‌హౌస్ దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో గురువారం ఎన్సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 9(ఎ), 28(ఎ) బెటాలియన్ ఎన్సీసీ క్యాడెట్స్, సీటీవో గంగన్న, హేమదుర్గలు పాల్గొని విజయవంతం చేశారు. పాఠశాల సీఈవో గోపినాథ్, ప్రిన్సిపల్ రాఏంద్రన్ ఎన్సీసీ క్యాడెట్స్‌కు, సీటీవోలకు అభినందనలు తెలిపారు.

# విస్తరణ పనులపై సమీక్ష


దర్శనం చేసుకొని వస్తున్న జిందాల్ ఎండి పార్థు జిందాల్

**గడివేముల, మేజర్‌న్యూస్ :** జిందాల్ ప్లాంట్‌లో జరుగుతున్న విస్తరణ పనుల పురోగతి పై జిందాల్ ఎండి పార్థు జిందాల్ సమీక్ష నిర్వహించారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిశ్రమలో పార్థు జిందాల్ పర్యటించి ఉద్యోగుల కోసం కాలనీ నిర్మించేందుకు అనువైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ వీరబాబు, ప్లాంట్ హెడ్ హుకూంచంద్రగుప్తా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి త్యాగరాజు స్వామి కాంస్య విగ్రహం బహుకరణ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక షరీన్‌నగర్‌లో జెండాబడి దగ్గర ఉన్న త్యాగరాజు సీతారామాలయానికి గురువారం నాలుగు అడుగుల త్యాగరాజస్వామి కాంస్యవిగ్రహాన్ని ప్రముఖ నగర వ్యాపారి సి.ప్రతాప్, ఆయన కుమారుడు ప్రదీప్‌ల దాతృత్వంతో, సద్గురు త్యాగరాజ రామాలయ భజన కమిటీ కార్యదర్శి దాదిపోగు తిరుపాలు సహకారంతో ఈ విగ్రహాన్ని ఆలయానికి అందచేశారు. హరిశ్చంద్ర నాయిబ్రాహ్మణ వాయిద్య కళాకారుల సహకారంతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా స్వామివారిని ఆలయానికి తోడుకుని వచ్చారు. ప్రధాన అర్చకులు మాళిగి భానుప్రకాశ్ మహా మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనర్ నోఫా అధ్యక్షుడు డాక్టర్ నవీన్‌కుమార్, పోలీసు వెంకటస్వామి, డోలు కళాకారుడు వెంకటస్వామి, అధ్యక్షుడు ఉదయ ప్రసాద్, బలరాం, రమేస్, నాగరాజు, శంకర్, నరసింహులు, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


త్యాగరాజ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

# శ్రీశైల జలాశయానికి తగ్గుముఖం పట్టిన వరద నీరు

- డ్యాం ఒక్క గేటు నుంచి కొనసాగుతున్న నీటి విడుదల
- ఇన్ ఫ్లో 1,38,522 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 90,673క్యూసెక్కులు


డ్యాం 1 గేటు నుంచి విడుదలవుతున్న నీరు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం డ్యాంకు వరద నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. దీంతో జలాశయం 8 గేట్లలో ఏడు గేట్లను మూసివేసి కేవలం ఒక్క గేటు ద్వారా మాత్రమే నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,తుంగభద్ర నదుల ద్వారా 1,38,522 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 8,000 వేల క్యూసెక్కులు,మల్యాల,హెచ్ ఎన్ ఎస్ఎస్ కు 1688 క్యూసెక్కులు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.డ్యాం ఒక్క గేటును పది అడుగుల మేర ఎత్తి 27,800 క్యూసెక్కులు,కుడిగట్టు విద్యుత్ కేంద్రం విద్యుత్ ఉత్పాదన నుంచి 31,089 క్యూసెక్కులు,ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుండి 31,784 క్యూసెక్కులు మొత్తంగా 90,673 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం జలాశయంలో 884.40 అడుగుల నీటిమట్టం 212.4385 టిఎంసిల నీటి నిల్వలు నమోదయ్యాయి.కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని,తెరచిన ఒక్క గేటును కూడా మూసివేసే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

దసరా సందర్భంగా

# ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

## – సాధారణ ఛార్జీలే వసూలు

**కర్నూలు ఆర్టీసీ, మేజర్‌న్యూస్ :** దసరా పండుగను పురస్కరించుకుని ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి టి.కె.వెంకటరామం ఒక ప్రకటనలో తెలిపారు.తమ తమ సొంత ఊళ్లకు వెళ్లగోరు ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్, బెంగుళూరు, తిరుపతి, విజయవాడ నగరాల నుంచి కర్నూలుకు 29వ తేదీ నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు, అలాగే తిరుగు ప్రయాణమై వెళ్లు ప్రయాణికుల సౌకర్యార్థం కర్నూలు నుంచి తిరిగి పై నగరాలకు అక్టోబరు 6 నుంచి 9వ తేదీ వరకు షెడ్యూలు బస్సులకు అదనంగా ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో కూడా సాధారణ ఛార్జీ మాత్రమే వసూలు చేయబడుతుందన్నారు. 29వ తేదీ నుంచి 4వ తేదీ వరకు హైదరాబాద్‌కు 74 బస్సులు, బెంగుళూరుకు 15, తిరుపతికి 1, విజయవాడకు 2 మొత్తం 202 బస్సులను నడుపనున్నారు. అలాగే దసరా తరువాత 6 నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌కు 45, బెంగుళూరు 9, తిరుపతికి 2, విజయవాడకు 6 మొత్తం 62 బస్సులను నడుపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సర్వీసులకు రానుపోను రిజర్వేషన్ సౌకర్యం ఉందని, కర్నూలు రీజియన్ కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి : డిపిఓ


అధికారులతో మాట్లాడుతున్న డిపిఓ శ్రీనివాసులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని పారుమంచాల, తరిగోపుల గ్రామాల నుంచి వచ్చిన స్పందన అర్జీలపై ఆయన పరిశీలనకు వచ్చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టి వచ్చేంత వరకు ఉంచకుండా మండల అధికారులే పరిష్కరించాలని సూచించారు. పారుమంచాల గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. సర్వేయర్ ద్వారా స్థలానికి కొలత వేయించి పంచాయతీ ఆధీనంలోనే స్థలాన్ని ఉంచుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్, వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని ఈఓఆర్‌డి మణిమంజరికి సూచించారు. పారుమంచాల గ్రామంలో గతంలో పని చేసిన పంచాయతీ అధికారి సంబంధిత రికార్డులు ఇవ్వలేదని స్పందనలో అర్జీ ఇవ్వగా ఆ విషయం పై సంబంధిత అధికారులను అడిగారు. రికార్డులు అందించినట్లు డిపిఓకు వారు తెలిపారు. డిపిఓ వెంట పారుమంచాల సర్పంచు మాధవరం ప్రకాశం, అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

48 గంటల దీక్ష విరమించిన

# న్యాయవాదులు

## కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు


దీక్షలను విరమిస్తున్న న్యాయవాదులు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్ :** శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలుకు న్యాయరాజధానిని కేటాయించాలని కోరుతూ కర్నూలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల నిరాహారదీక్ష గురువారం ఉదయం ముగిసింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి బాబుసాహెబ్, నరసింహగౌడ్, రాము తదితరులకు న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ఆర్.కృష్ణ, రంగడులు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు. హైకోర్టును సాధించే వరకు దీక్షలను విరమించబోమని రిలే నిరాహార దీక్షలను అలాగే కొనసాగిస్తున్నామని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీక్షలకు సీపీఐ నాయకులు, సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్‌బాషా తదితరులు దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో ఈ నెల 26 నుంచి దేవీ శరన్నవరాత్రులు


దసరా ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో దేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు ఈ నెల 26 నుంచి వచ్చే 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం నవరత్రుల ఆహ్వాన పత్రికలను ఆలయంలో అలంకార మండపంలో ఆవిష్కరించారు. వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మల వేదమంత్రాలతో ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మెన్ కొమ్మ మహేశ్వర్‌రెడ్డిలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి పాత్రికేయులతో మాట్లాడారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది దాతల సహకారంతో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 9 రోజుల పాటు మూలమూర్తులకు విశేష ద్రవ్యాభిషేకాలు, పూలంగి సేవలు, ప్రత్యేక యాగశాలలో శతఛండీ, నవదుర్గ హోమాలు, కళశ స్థాపనలు, శ్రీచక్రార్చనలు, సహస్ర దీపాలంకరణ సేవలు, రోజుకో అలంకారంలో గ్రామోత్సవం, సామూహిక కుంకుమార్చనలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 రోజుల పాటు ప్రత్యేక అలంకరణలలో భాగంగా మొదటి రోజు శ్రీశైల పుత్రి దుర్గగా, రెండవ రోజు శ్రీ బ్రహ్మచారిణి దుర్గగా, మూడవ రోజు శ్రీచంద్రఘంటా దుర్గగా, నాలుగవ రోజు శ్రీ కూష్మాండ దుర్గగా, ఐదవ రోజు శ్రీ ఖండమాత దుర్గగా, ఆరవ రోజు శ్రీ కాత్యాయినీ దుర్గగా, ఏడవ రోజు శ్రీ కాళరాత్రి దుర్గగా, ఎనిమిదవ రోజు శ్రీ మహాగౌరి దుర్గగా, తొమ్మిదవ రోజు శ్రీ సిద్ధిదాత్రి దుర్గగా, పదవ రోజున శ్రీ కామేశ్వరీ అమ్మవారి నిజరూపంలో గ్రామోత్సవాలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దసరా పర్వదినం రోజున సాయంకాలం శమీదర్శనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త బుసగాని వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, అర్చకులు జ నార్ధన్‌శర్మ, రాజమాణిక్యశర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శశిధర్‌రెడ్డి, శ్రీనివాసులు, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

